క్లుప్తంగా

పీహెచ్‌సీలో సుఖ ప్రసవం



శిశువును చూపుతున్న డాక్టర్ భార్గవి

మడకశిరరూరల్: నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం డాక్టర్ భార్గవి, వైద్య సిబ్బంది ఒక గర్భిణికి సుఖ ప్రసవం చేశారు. వివరాలు..గోవిందాపురం గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప భార్య యశోద పురిటి నొప్పులతో నీలకంఠాపురం పీహెచ్‌సీకి వెళ్లింది. వైబీహళ్లిలో జగనన్న ఆరోగ్య సురక్షలో ఉన్న డాక్టర్ భార్గవి వెంటనే అక్కడికి చేరుకుని గర్భిణికి సుఖప్రసవం చేశారు. తల్లి, శిశువు క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. పైసా ఖర్చు లేకుండా పీహెచ్‌సీలో నార్మల్ డెలివరీ చేసిన వైద్య సిబ్బందికి గర్భిణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ



పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ పురుషోత్తమరెడ్డి

చిలమత్తూరు: మండలంలోని కోడూరు పంచాయతీలో పనిచేస్తున్న 28 మంది పారిశుధ్య కార్మికులకు సింగిల్‌విండో చైర్మన్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. శుక్రవారం కోడూరు తోపు సమీపంలోని సహకార సంఘ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశానికి ఎంపీపీ పురుషోత్తమరెడ్డి హాజరై కార్మికులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మురళీ మోహన్, ఎంపీటీసీలు మంజునాథ్‌రెడ్డి, ఆదినారాయణ,మండల మాజీ కన్వీనర్ సదాశివరెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అశ్వర్థరెడ్డి, సోమఘట్ట సింగిల్‌విండో చైర్మన్ అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు..

సహకార బ్యాంక్ సేవలపై అవగాహన



మాట్లాడుతున్న నాబార్డు అధికారులు

గోరంట్ల: స్థానిక ఏడీసీసీ బ్యాంక్‌లో సహకార బ్యాంక్ సేవలపై శుక్రవారం ఖాతదారులు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నాబార్డు నోడల్ ఆఫీసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. సహకార బ్యాంక్ ఖాతాదారులు కిసాన్ క్రెడిట్ కార్డు పొంది రుణాలు పొందాలన్నారు. సహకార బ్యాంక్ ద్వారా డిపాజిట్లు, రుణసదుపాయం, లాకర్ సదుపాయం, గోల్డ్ లోన్స్ అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాబార్డు నోడల్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎఫ్‌పీఓ సదాశివరెడ్డి, బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రఘువీరాతో పావగడ ఎమ్మెల్యే భేటీ

పావగడ: స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ ఆంధ్ర మాజీ మంత్రి రఘువీరారెడ్డి ని శుక్రవారం సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. రఘువీరా సైతం వెంకటేశ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య రాజకీయ పరంగా పలు చర్చలు జరిగాయి. తుమకూరు కాంగ్రెస్ ఎంపీ టికెట్టును ఆశిస్తున్న రఘువీరారెడ్డి కి వెంకటేశ్ తన మద్దతు ప్రకటించినట్లు తెల్సింది. అదే విధంగా రఘువీరా గెలుపునకు తన వంతు కృషి చేస్తానని మాట ఇచ్చినట్లు సమాచారం.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



హిందూపురం టౌన్: పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో సందడి నెలకొంది. 1994–95 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి విద్యార్థులు శుక్రవారం పట్టణంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వృద్ధులకు అన్నదానం నిర్వహించి, మొక్కలు నాటారు.

మద్యం విక్రేతల బైండోవర్

అమరాపురం: మండలంలోని వి.అగ్రహారం, తమ్మడేపల్లి, కె.శివరం గ్రామాలకు చెందిన శివన్న, నాగరాజు, మమతను సెబ్ సీఐ భార్గవ్ బైండోవర్ చేశారు. నిందితులు ముగ్గురు అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తుండటంతో శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్‌కుమార్ వద్ద హాజరుపర్చారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

లేపాక్షి: మండలంలోని శిరివరం సమీపంలో వెలిసిన శ్రీశక్తి అన్నపూర్ణేశ్వరిదేవి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం క్రికెట్ టోర్నమెంట్ ఆలయ నిర్వాహకుడు రమేష్ ప్రారంభించారు. టోర్నమెంట్ నాలుగు రోజులు పాటు జరుగుతుందని, 20 జట్లు పాల్గొంటాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా క్రీడల్లో యువతను ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో టోర్నీ ఏర్పాటు చేశామన్నారు.

సరస్వతీ నమోస్తుతే..



లేపాక్షి: సరస్వతీదేవి అలంకరణలో కొలువైన దుర్గాదేవి



చిలమత్తూరు మండలంలోని దేమకేతేపల్లిలో సరస్వతీ దేవిగా చౌడేశ్వరీదేవి




అమరాపురంలో ప్రత్యేక అలంకరణలో చోళమాండేవి



గోరంట్లలో సరస్వతి అలంకరణలో చౌడేశ్వరి



పెనుకొండలో పూజలందుకున్న వాసవీ మాత



సోమందేపల్లిలో సరస్వతీ దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి



హిందూపురం: సరస్వతి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న కన్యకాపరమేశ్వరి



రొళ్ల మండలం రత్నగిరిలో సరస్వతిదేవిగా కొల్హాపురి మహాలక్ష్మీదేవి అమ్మవారు

సాక్షిబృందం: హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి ఆలయాల్లో శుక్రవారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు వివిధ అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు.

ఘనంగా వైఎస్సార్ విగ్రహావిష్కరణ



వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక

హిందూపురం: ధరంపురం బైపాస్ రోడ్డులో వైఎస్సార్‌సీపీ 6వ వార్డు ఇన్‌చార్జి మల్లికాబాను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని హిందూపురం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టిఎస్.దీపిక శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు రాజన్నను ఎన్నటికీ మరవలేరని, ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఆయన చూపిన బాటలోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసేవలో తండ్రి కంటే రెండు అడుగులు ముందుకువేసి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ప్రజాసంక్షేమ పథకాలు అందజేస్తారన్నారు. హిందూపురం నియోజకవర్గంలోనూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు శివ, రామచంద్రా, షాజియా, మల్లికార్జున, పార్వతి, రహమత్‌బీ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఇలియాజ్, ఏ బ్లాక్ కన్వీనర్ సాదిక్, నాయకులు నాగరాజు, బాబు, ఫరూక్, చాందు, తిమ్మారెడ్డి, సలావుద్దీన్, అబూబకర్, రేష్మా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు వివరించాలి



మాట్లాడుతున్న నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక

హిందూపురం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని జేసీఎస్ కన్వీనర్లకు, సచివాలయ కన్వీనర్లకు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక సూచించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో హిందూపురం పట్టణ, మండల, లేపాక్షి, చిలమత్తూరు మండలాల జేసీఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసే బాధ్యత జేసీఎస్, సచివాలయ కన్వీనర్లపై ఉందన్నారు. హిందూపురంలో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ఇన్సూరెన్స్ ఎన్‌రోల్‌మెంట్, పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్లు మహేష్ జీను, మారుతీరెడ్డి, టౌన్ జేసీఎస్ కన్వీనర్లు శివశంకర్ రెడ్డి, నౌషాద్, రూరల్ కన్వీనర్ గిరి, లేపాక్షి కన్వీనర్ శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, చిలమత్తూరు కన్వీనర్ శివశంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ముగిసిన యత్తప్పస్వామి ఉత్సవాలు

రొళ్ల: గంతికల్లుగొల్లహట్టిలో వెలసిన యాదవ కులస్తుల ఆరాధ్య దేవుడు యత్తప్పస్వామి ఉత్సవాలు శుక్రవారం రాత్రి ముగిశాయి. ఉదయాన్నే యత్తప్పస్వామి మూల విగ్రహంతో పాటు చిత్రలింగేశ్వరస్వామి మూల విగ్రహానికి వెండి, బంగారు ఆభరణాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరణ చేసి మహామంగళ హారతి చేశారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం



ఆర్బీకే శిలాఫలాకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ

• ఎమ్మెల్యే శంకర నారాయణ

సోమందేపల్లి: రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమ ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని గుడిపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వ సేవలు పొందడానికి మండల కేంద్రాలకు ప్రజలు రోజుల తరబడి తిరిగేవారన్నారు. కాని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామస్థాయిలోనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడం జరిగిందన్నారు. అన్ని సేవలు ప్రజల ముంగిటకు తీసుకురావడం జరిగిందన్నారు. కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి ఎక్కడా అని ప్రశ్నించే వారికి గ్రామాలు, వార్డుల్లో తిరిగితే కనిపిస్తుందన్నారు. ఇప్పటికే నాడు–నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ అవుటాల రమణారెడ్డి, ఎంపీపీ గంగమ్మ, సర్పంచులు గిరిజమ్మ, అంజి నాయక్, జిలాన్‌ఖాన్, రామాంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వైద్యుడు నరేష్, కో–ఆప్షన్ సభ్యుడు రఫీక్, వైఎస్సార్‌సీపీ సేవాదళ్ జిల్లా కన్వీనర్ వేణు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు అమర్, నాగరాజరావు, కేశవ, లోకేష్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ ఇమామ్ వలి, సింగల్‌విండో చైర్మెన్లు ఆదినారాయణరెడ్డి, కొల్లప్ప పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం



సమావేశంలో పాల్గొన్న మారుతిరెడ్డి, మహేష్, మండల ఇన్‌చార్జ్‌లు

మడకశిర: వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేద్దామని జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మారుతిరెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ మహేష్ జీసీ కోరారు. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో శుక్రవారం నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన వైఎస్సార్‌సీపీ సచివాలయాల కన్వీనర్ల సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సచివాలయాల కన్వీనర్లు కీలకపాత్ర పోషించాలన్నారు. మడకశిరలో 2024లో కూడా వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమని తెలిపారు. ఈవిషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. సచివాలయాల కన్వీనర్లు గ్రామస్థాయిలో గృహసారథులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు.గృహసారథులకు బీమా చేయించే ప్రక్రియ ఆశించిన స్థాయిలో కొనసాగడం లేదని తెలిపారు. సచివాలయాల కన్వీనర్లు చొరవ తీసుకుని గృహసారథుల వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని కోరారు. మండల జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు శ్రీనివాసరెడ్డి, శివకుమార్,శివన్న, నాగేంద్రకుమార్,ఈశ్వర్, నాగేంద్ర, గుడిబండ మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు డీఎల్‌యంజారే గౌడ్, సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం



హిందూపురం: మందులు అందజేస్తున్న హిందూపురం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

హిందూపురం: ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని హిందూపురం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. శుక్రవారం హిందూపురం మున్సిపాల్టీ పరిధిలోని 10వ వార్డులో కౌన్సిలర్ పార్వతి ఆధ్వర్యంలో లక్ష్మీపురం–2లోని డిఆర్‌కాలనీలో అర్బన్ క్లినిక్ సెంటర్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె శిబిరంలో ప్రజలకు అందుతున్న వైద్యసేవలను ఆరాతీశారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు ప్రజలకు వరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు రామచంద్రా, షాజియా, రహమత్‌బీ, మల్లికార్జున, వార్డు ఇన్‌చార్జిలు చాందు, ఫరూక్, బాష, నాయకులు నాగరాజు, తిమ్మారెడ్డి, కష్ణాగౌడ్, సహేరాబాను, శివరాంరెడ్డి, డాక్టర్లు, ఆశవర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీరుల, గహసారథులు తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: వైబీహళ్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారంజగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

అగళి: ఆలుడి గ్రామంలో శుక్రవారం ఎంపీడీఓ రవిప్రసాద్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్లు గాయత్రి ,శివానంద 303 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, సర్పంచ్‌లు బసవరాజు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: కరికెర గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ భూతరాజు, స్థానిక సర్పంచ్ గౌరమ్మ, ఎంపీడీఓ రామరావు, తహసీల్దార్ నాగభూషణం వృద్ధులకు కళ్లద్దాలను అందజేశారు.

కల్లూరులో ఉచిత పశువైద్య శిబిరం

లేపాక్షి: మండలంలోని కల్లూరు గ్రామీణా పశువైద్య కేంద్రంలో హిందూపురం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 37 పశువులకు ఉచిత గర్భకోశ నివారణ చికిత్సలు నిర్వహించి, రైతులకు ఖనిజ లవణ మిశ్రమం, కాల్షియం టానిక్, లివర్ ట్యానిక్‌లు పంపిణీ చేశారు. అనంతపురం డీఎల్‌డీఏ ఈఓ డాక్టర్ సుధాకర్, పశువైద్య ఉప సంచాలకుడు డాక్టర్ పెంచలయ్య, సహాయ సంచాలకుడు మోహన్‌రావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు గిరిధర్, కార్యదర్శి సత్యకుమార్, వైద్యాధికారులు డాక్టర్ కిషోర్, హేమలత, పురుషోత్తమరెడ్డి, జయశ్రీ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీపై విమర్శలు మానుకోవాలి

రొళ్ల: నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీపై అనవసర విమర్శలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, ఎంపీటీసీలు నాగరాజు, జగదీష్‌బాబు, లింగరాజు హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వారు విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి వలసలు పోతున్నట్లు ప్రకటన ఇవ్వడం ప్రజలను మభ్య పెట్టడమేనన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గానికి..ఈరన్న వర్గం నుంచి గుండుమల వర్గానికి... వలసలు వెళుతున్నారే తప్ప వైఎస్సార్‌సీపీ నుంచి ఏ ఒక్క కార్యకర్త టీడీపీలోకి వెళ్లలేదని స్పష్టం చేశారు. నాయకులు ఆంజినేయులు, యర్రగుంటప్ప, నాగేంద్ర, సీఎం ఘట్ట రవి తదితరులు పాల్గొన్నారు.

'ఓపీఎస్ అమలు చేయాలి'

హిందూపురం టౌన్: సీపీఎస్, జీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. సీపీఎస్, జీపీఎస్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో హిందూపురం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరవధిక నిరాహార దీక్షలను శుక్రవారం ఉపాధ్యాయులు ప్రారంభించారు. దీక్షలకు ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు నాగవర్ధన్, హరి, మురళి, ఏపీటీఎఫ్ నాయకులు గురు రాజు మద్దతు పలికారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు మారుతీ శ్రీనివాస్, యూపీఎఫ్ నాయకులు ముస్తాఫ, బాబు, రంగనాథ్, సురేష్, చలపతి, అనీల్, విజయ్ పాల్గొన్నారు.

యాజమాన్య హక్కులపై గ్రామసభ

పరిగి: ఇంటి పట్టాలు, భూ హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం స్వమిత్వ ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తోందని వక్తలు తెలిపారు. శుక్రవారం కొడిగెనహళ్లి సచివాలయ పరిధిలో గ్రామసభ నిర్వహించారు. ఇంటితో పాటూ తమ భూములపై యాజమాన్య హక్కులను పొందడానికి ఇదో అవకాశమన్నారు. ఇంటింటికీ వెళ్లి వలంటీర్లు వివరాలు సేకరిస్తారన్నారు. అర్హత ఆధారంగా ధ్రువపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరామప్ప, సెక్రెటరీ నారాయణ, ఎంపీటీసీలు మారుతీరెడ్డి, చిక్కన్న, రామాంజి, పద్మక్క, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

ఎండీయూ అపరేటర్‌పై ఫిర్యాదు

మడకశిర: పట్టణంలోని బేల్దార్‌కాలనీకి చెందిన ప్రజలు శుక్రవారం ఎండీయూ ఆపరేటర్‌పై తహసీల్దార్ ముర్షావలి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మకు ఫిర్యాదు చేశారు. ఎండీయూ ఆపరేటర్ బేల్దార్‌కాలనీకి వచ్చి బియ్యం పంపిణీ చేయడంలేదని ప్రజలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రతి నెలా కూడా ఇదే పరిస్థితి నెలకొందని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. బియ్యం సక్రమంగా అందేలా చూస్తానని తహసీల్దార్ వారికి హామీ ఇచ్చారు.

డ్రిప్, స్ప్రింక్లర్ల వాడకంపై అవగాహన

మడకశిరరూరల్: గుండుమల, మెళవాయి పంచాయతీల్లో శుక్రవారం ఏపీఎంఐపీ ఆధ్వర్యంలో డ్రిప్, స్ప్రింక్లర్లు వాడకం, ప్రభుత్వ రాయితీలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎంఐఏఓ నరసింహులు మాట్లాడుతూ.. డ్రిప్, స్ప్రింక్లర్లు వాడకంతో మంచి దిగుబడి పొందడానికి అవకాశం ఉందన్నారు. నీటి సౌకర్యం ఉన్న ప్రతి రైతు డ్రిప్, స్ప్రింక్లర్ల ద్వారా సాగు చేయాలన్నారు. ప్రభుత్వం రాయితీతో అందించిన డ్రిప్ పరికరాలను పరిశీలించారు.

అనుమతి లేకుండా బోర్లు తవ్వితే చర్యలు

రొళ్ల: వాల్టా ఉన్న గ్రామాల్లో అనుమతి లేకుండా రైతులు బోర్లు తవ్వితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హసీనాసుల్తానా పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు తమ శాఖల ప్రగతిని చదివి వినిపించారు. అనంతరం అభివృద్ధి పనులపై చర్చించారు. జెడ్పీటీసీ అనంతరాజు, వైస్ ఎంపీపీలు రత్నమ్మ, నాగరాజు, ఎంపీడీఓ ఆజాద్ పాల్గొన్నారు.

రాకపోకలకు ఆటంకం కలిగించొద్దు

పెనుకొండ: మడకశిర రోడ్డు నుంచి మంగాపురం, కోనాపురం, కొండాపురం గ్రామాలకు వెళ్లే పాత రోడ్డులో రాకపోకలను ఆటంకం కలిగించొద్దని నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. గతంలో ఈ రోడ్డు గ్రామాల ప్రజల రాకపోకలను అనువుగా ఉండేదన్నారు. హైకోర్ట్ ఆదేశాలు, రెవెన్యూ అధికారుల సర్వే రికార్డుల మేరకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా కొల్హాపురమ్మ ,మహేశ్వరిదేవి ఆలయాల ప్రారంభం

మడకశిర: పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద శుక్రవారం వాల్మీకి సేవా సంఘం ఆధ్వర్యంలో కొల్హాపురమ్మ, మహేశ్వరిదేవి ఆలయాలను శుక్రవారం ప్రారంభించారు. పురోహితులు ఈసందర్భంగా హోమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. నిడగల్లు సంస్థాన వాల్మీకి ఆశ్రమ పీఠాధిపతి సంజయకుమారనందస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ మంత్రులు రఘువీరారెడ్డి, హెచ్‌బీనర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు వైటీ ప్రభాకర్‌రెడ్డి, ఈరన్న, సుధాకర్, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, పావగడ ఎమ్మెల్యే వెంకటేశ్, తుమకూరు జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ రాజన్న, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు పుట్టకామప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, కౌన్సిలర్లు, వాల్మీకి సేవా సంఘం ప్రతినిధులు, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.